క్లుప్తంగా

ఉపాధ్యాయుడి కుటుంబానికి పరామర్శ



వెంకటేశ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

కుల్కచర్ల: మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పీఆర్టీయూ నాయకులు గుడాల వెంకటేశ్ భార్య శ్రీలత అనారోగ్య సమస్యతో శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సోమవారం వెంకటేశ్ కుటుంబీకులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు రాజు, కృష్ణయ్య, రఘు, సీహెచ్.వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మండల విద్యాధికారి మల్లేశం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మోమిన్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏన్కతల ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం ఏఐ ఆధారిత పాఠాలను బోధిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మర్పల్లి మార్కెటు కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, శనైశ్చర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మైపాల్‌రెడ్డి, ఎస్ఐ అరవింద్, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజలో పాల్గొన్న గ్రామస్తులు

ధారూరు: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పక్కను ఖాళీ ప్రదేశంలో గ్రామ దేవత ఊరడమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం అమరేశ్వర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి కెంపిన మఠాధీశులు అప్పగారు చెన్న బసవ ప్రభుస్వామి స్థలం ఎంపిక చేసిన వెంటనే గుడి నిర్మాణానికి గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎల్.అశోక్‌ముదిరాజ్, సీనియర్ న్యాయవాది సంపూర్ణా ఆనంద్‌రావు, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



బషీరాబాద్: పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ

బషీరాబాద్: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మహాపడిపూజ సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం పదునెట్టాంబడి పూజ నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ పడిపూజలకు మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

కొడంగల్: పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ ఆలయం సమీపంలో నూతనంగా శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు విరాళాలు అందజేసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. గురుస్వాములు ఉమాపతిగౌడ్, గోపాల్, రాజు, నర్సిరెడ్డి, భక్తులు రాంరెడ్డి, మధు, మోహన్‌బాబు, పృథ్వీరాజ్, రాంనరేశ్ పాల్గొన్నారు.



పూడూరు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్ తదితరులు



తాండూరు టౌన్: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



బొంరాస్‌పేట: రేగడిమైలారంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి తదితరులు

బహుజనుల పొద్దుపొడుపు అంబేడ్కర్

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంత్యుత్సవాలు
- నివాళి అర్పించిన నేతలు, ప్రజలు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంత్యుత్సవాలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. నేతలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. బహుజనుల పొద్దుపొడుపు అంబేడ్కర్ అన్నారు. అంబేడ్కర్ వాదం.. పీడిత తాడిత జనులకు ప్రాణనాదమని కొనియాడారు. అడుగంటిన జాతుల్లో జ్ఞాన జ్యోతిని నింపిన మహనీయుడన్నారు. ఆయన మార్గం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



తాండూరు టౌన్: మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు



నవాబుపేట: నివాళి అర్పిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు



తాండూరు టౌన్: సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పండిట్



దేవనూరులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



తాండూరు రూరల్: అంతారంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తు, ఎమ్మెల్యే బీఎంఆర్



కొడంగల్: జయంత్యుత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి తదితరులు



దుద్యాల్: హస్నాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మహిళలు



పరిగి: మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు



ధారూరు: అంబేడ్కర్ సంఘం సభ్యులు



తాండూరు టౌన్: బీసీ సంఘం నాయకులు



మోమిన్‌పేట: మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి



పూడూరు: చన్గోముల్‌లో ఉపాధిహామీ కూలీలు



అనంతగిరి: పీరంపల్లి గ్రామంలో..



బొంరాస్‌పేట: నాందార్‌పూర్‌లో..



దౌల్తాబాద్: అఖిలపక్ష నాయకుల నివాళి



కుల్కచర్ల: ప్రధాన చౌరస్తాలో..



యాలాల: పగిడియాలలో అన్నదానం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా



మర్పల్లి: కోట్‌మర్పల్లిలో ఎంపీడీఓ రాజ్‌మల్లయ్య, ఏపీఎం మధుకర్ తదితరులు



మర్పల్లి: నివాళి అర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు

అ'పూర్వ'సమ్మేళనం

పరిగి: మండల పరిధిలోని రూప్‌ఖాన్‌పేట్ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 2001–2002 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులు అనంతరెడ్డి, బసిరెడ్డి, భీంరెడ్డి, మాధవరెడ్డి, అంజిలయ్య, కృష్ణయ్య. రామాంజనేయులును ఆహ్వానించి ఘనంగా సన్మానించారన్నారు.



ఉపాధ్యాయులతో రూప్‌ఖాన్‌పేట్ జెడ్పీహెచ్ఎస్ 2001-02 బ్యాచ్ విద్యార్థులు

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి

పంచాయతీ కార్యదర్శి తేజస్విని

షాద్‌నగర్: ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని పంచాయతీ కార్యదర్శి తేజస్విని అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి తేజస్విని ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు–పరిష్కార మార్గాలపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం తేజస్విని మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాటు, సంపూర్ణ పారిశుద్ధ్యం, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా ఐకమత్యంతో ఏకతాటిపైకి వచ్చినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ మాజీ సభ్యులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘం నాయకురాలు, ఆశవర్కర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అనంతగిరి: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం వికారాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో బహిరంగ సభ వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాదిగా సభకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గయా జ్, అనిల్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి..

చేవెళ్ల: బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా మారిందని పార్టీ మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆలూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు బీజేపీలో చేరారు. వారికి మండల నాయకులు అనంత్‌రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో నమ్మకం వచ్చిందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నాయకులు మధుమోహన్ రెడ్డి, కృష్ణ, అంజనేయులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సన్నబియ్యంతో వండిన భోజనం తింటున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

కొత్తూరు: అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, పలువురు నాయకులతో కలిసి ఆయన పట్టణంలోని ఎస్సీ కాలనీలో పర్యటించారు. అనంతరం కాలనీలో ఉన్న ఇస్తారి ఇంట్లో ప్రభుత్వం నుంచి సరఫరా అయిన సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. అంతేకాకుండా బియ్యం నాణ్యతపై ఆయన పలువురిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న అర్హులందరికీ రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా నాణ్యతతో కూడిన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను రేషన్ డీలర్లు సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయడంతో పాటు తూకంలో ఎలాంటి అక్రమాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందిన దాఖలాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాక్షేత్రంలోనే సభలు నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు ఆరోపించారు. నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, జగన్, సురేందర్, శివశంకర్‌గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా పలుగుట్ట గ్రామానికి చెందిన బి.శ్రీనివాస్‌గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆయన నివాసంలో శ్రీనివాస్‌గౌడ్ కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. నూతన మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యేకు, పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.